విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 47 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# తిరిగి పార్టీలోకి వచ్చేయండి..

## తెలంగాణ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్..
## ఆ నేతలే టార్గెట్‌గా..

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

గత అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీని వీడి బీఆర్ఎస్, బీజేపీలో చేరిన నేతలకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడం, ఇతర నేతలతో విభేదాల కారణంగా కొందరు కాంగ్రెస్ ముఖ్య నేతలు పార్టీని వీడాల్సి వచ్చింది. ఇప్పుడు వారందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని డిసైడ్ అయ్యారు పెద్దలు. ఈ మేరకు టి.పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో భట్టి ప్రతిపాదన పెట్టగా కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఆమోదం కూడా తెలిపింది. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పనిచేసి ఐడియాలజీ ఉన్న నేతలను చేర్చుకుంటే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పీసీసీ భావిస్తోంది. దీంతో మళ్లీ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చే పాత నేతలెవరనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీని వీడారు. అంతేకాకుండా మూల విక్రమ్‌గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పలువురు కాంగ్రెస్ నేతలు పార్టీ నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ నేతలంతా బీఆర్ఎస్, బీజేపీల్లో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరినీ తిరిగి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. అందులో భాగంగానే టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలకు ముందు పార్టీని వీడిన వారిని పార్టీలో చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేసింది. దీనిపై ఎవరిని పార్టీలోకి తీసుకోవాలి, ఎవరిని తీసుకోవద్దనే దానిపై ముందుగానే అంచనాకు వచ్చింది పీసీసీ. గాంధీభవన్‌లో జరిగిన టీ పీసీసీ విస్తృత స్థాయి మీటింగ్‌లో కూడా పార్టీ వీడిన నేతలను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన తీసుకొచ్చారు. డిప్యూటీ సీఎం చేసిన ప్రతిపాదనకు పీసీసీ కార్యవర్గమంతా ఆమోదం తెలిపింది. దీంతో కాంగ్రెస్ పాత నేతలకు గాంధీ భవన్ గేట్లు తెరుచుకోబోతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. అంతేకాకుండా త్వరలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగబోతుంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు సైతం నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. దీంతో సంస్థాగతంగా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలంటే గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీల్లో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. భట్టి విక్రమార్క చేసిన ప్రతిపాదనతో త్వరలోనే సీనియర్లు తిరిగి కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లుగా చర్చ జరుగుతోంది. ఎంత మంది మళ్లీ సొంత గూటికి చేరుతారో, పార్టీ మళ్లీ వారికి ఎలాంటి స్థానం కల్పిస్తుందో వేచి చూడాలి.


వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 47 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక



## 768 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగం

### 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్ -సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు -మిగతా 3 లో



# హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.1500 కోట్ల ఆర్థికసాయం

- హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే
- తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

**న్యూఢిల్లీ,**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పన, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పన పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు -మిగతా 3 లో



# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

## వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సీఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం -మిగతా 3 లో




# కేసీఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

- అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**

కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. -మిగతా 3 లో



# రణరంగంగా నేపాల్..

- నేపాల్‌లో కొనసాగుతున్న హింస..
- ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా
- భారత్-నేపాల్ సరిహద్దుల్లో హై అలర్ట్
- ఇంటికి నిప్పుపెట్టిన నిరసనకారులు.. కాలిన గాయాలతో మాజీ ప్రధాని భార్య మృతి

**ఖాట్మండ్,**

హిమాలయ దేశం నేపాల్ లో పరిస్థితి అదుపుతప్పింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశ యువత చేపట్టిన ఆందోళనలు తీవ్రతరమయ్యాయి. సోషల్ మీడియాపై విధించిన బ్యాన్‌ను నిరసనగా యువత చేపట్టిన ఆందోళనలకు రాజకీయ సంక్షోభం తలెత్తింది. సోషల్ మీడియాపై విధించిన నిషేధం ఎత్తివేసినప్పటికీ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ ఆందోళనల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. భారత్-నేపాల్ బార్డర్ వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

**ఇంటికి నిప్పుపెట్టిన నిరసనకారులు..**
**కాలిన గాయాలతో మాజీ ప్రధాని భార్య మృతి**

నేపాల్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. తొలిరోజు నిరసనకారులను అదుపుచేసేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో నిరసనలు మరింత ఉధృతమయ్యాయి. నిరసనల దెబ్బకు ప్రభుత్వం దిగొచ్చింది. సోషల్ మీడియాపై బ్యాన్‌ను ఎత్తివేసింది. పలువురు మంత్రులు రాజీనామాలు చేశారు. అయినా నిరసనకారులు శాంతించలేదు.రెండో రోజు మంత్రులు, ప్రధాన మంత్రి, మాజీ ప్రధానుల -మిగతా 3 లో

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**


ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య -మిగతా 3 లో

# ముగ్గురు సైనికుల వీరమరణం..!

- సియాచిన్ గ్లేసియర్ బేస్ క్యాంప్ వద్ద విరిగిపడ్డ మంచుచరియలు..

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

లడక్ సియాచిన్ గ్లేసియర్‌లోని బేస్ క్యాంప్ వద్ద మంగళవారం మంచు చరియలు విరిగిపడ్డాయి. దాంతో ముగ్గురు సైనికులు వీరమరణం పొందారు. రక్షణ వర్గాల సమాచారం మేరకు.. ఈ ఘటన అకస్మాత్తుగా జరిగిందని.. రెస్క్యూ టీం వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి. సైన్యం ఇతర సైనికులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సైనికుల మృతదేహాల కోసం అన్వేషణ కొనసాగుతోందని ఓ అధికారి తెలిపారు. పెద్ద ఎత్తున హిమపాతం పెరిగింది.సియాచిన్ గ్లేసియర్ ప్రపంచంలోనే ఎత్తయిన వార్ జోన్. ఇక్కడ ఉష్ణోగ్రతలు సున్నా నుంచి -మిగతా 3 లో



# ఆర్‌టిసీ కొత్త పథకం యాత్రాదానం

- పెద్దల బర్త్‌డే రోజు పేదలకు పుణ్యతీర్థ సందర్శన
- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్**

సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టిజిఎస్ ఆర్‌టిసి శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహార యాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి ఆర్‌టిసి బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బిసి సంక్షేమ



# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు

# గ్రూప్ 1 పేపర్లు మళ్లీ దిద్దండి

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారంపునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి

కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి



# నేపాల్ సుస్థిరత భారత్‌కు ఎంతో కీలకం..

## హింసకు ముగింపు పలకాలని యువతను కోరిన మోడీ..!

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
నేపాల్‌లో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడంపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. అక్కడి పరిస్థితులను చూస్తుంటే తన మనసు చివుక్కుమంటోందని ఆయన అన్నారు. ప్రస్తుతం అగ్నిగుండంలా మారిన హిమాలయ దేశంలో సుస్థిరత, శాంతి, సంపద.. వంటివి భారత్ ప్రధాన ప్రాధాన్యాలు అని మోడీ తెలిపారు.'నేపాల్‌లో హింసను చూసి మనసు తరుక్కుపోతోంది. ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోడం చాలా బాధేస్తోంది. నేపాల్‌లో సుస్థిరత, శాంతి, సంపద.. వంటివి భారత్ ప్రథమ ప్రాధాన్యాలు. ఆ దేశంలోని సోదరులు,



సోదరీమణులు.. అందరిని శాంతియుతంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని మోడీ ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించారు. మంగళవారం ఉదయం ప్రధాని వరదలకు తీవ్రంగా నష్టపోయిన పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రతా సమావేశంలో క్యాబినెట్ కమిటీ నేపాల్‌లోని పరిస్థితులను చర్చించిందని మోడీ తెలిపారు.దేశంలో అవినీతి, బంధుప్రీతి, సోషల్ మీడియాపై నిషేధం.. ఈ మూడు కారణాల వల్ల నేపాల్ యువత భగ్గుమంది. సెప్టెంబర్ 8 నుంచి వారు ఆందోళనలకు దిగారు. మంగళవారం జరిగిన అల్లర్లలో, హింసలో.. 22 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కిన యువత పార్లమెంట్, అధ్యక్ష భవనంతోపాటు సుప్రీంకోర్టును కూడా తగలబెట్టారు. దేశవ్యాప్తంగా అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదివికి రాజీనామా చేశారు.

# ఫ్రాన్స్ ప్రధానిగా సెబాస్టియన్ లెకోర్నూ



**పారిస్ ప్రజా స్వేచ్ఛ**
ఫ్రాన్స్ నూతన ప్రధానిగా సెబాస్టియన్ లెకోర్నూను అధ్యక్షుడు మాక్రాన్ నియమించారు. విశ్వాసపరీక్షలో ప్రధాని బేరో ఓటమిపాలవటంతో రక్షణమంత్రిని కొత్త ప్రధానిగా ఎంపికచేశారు. ఏడాది వ్యవధిలో ఫ్రాన్స్‌లో ప్రధానిగా బాధ్యత చేపట్టిన నాలుగో వ్యక్తి లెకోర్నూ.అంతకుముందు బేరో ప్రతిపాదించిన విశ్వాస పరీక్షలో ఆయనకు వ్యతిరేకంగా 364 ఓట్లు, అనుకూలంగా 194 ఓట్లు వచ్చాయి. దీంతో రాజకీయ సంక్షోభం ముదరడంతో దేశాధ్యక్షుడు మాక్రాన్ రెండేండ్లలోపే అయిదో ప్రధానిని వెతకాల్సిన అవసరం ఏర్పడింది.

# చైనీస్ టెక్నాలజీతో పౌరులపై నిఘా పెట్టిన పాకిస్థాన్



**ఇస్లామాబాద్ ప్రజా స్వేచ్ఛ**
కోట్లాది మంది దేశ ప్రజలపై పాకిస్థాన్ నిఘా( పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ సిస్టమ్ ద్వారా ఆ స్పైయింగ్ జరుగుతోంది. చైనా నిర్మించిన ఇంటర్నెట్ ఫైర్‌వాల్ ద్వారా పాకిస్తాన్‌లో సోషల్ మీడియాను సెన్సార్ చేస్తున్నారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది. మంగళవారం దీనికి సంబంధించిన రిపోర్టును రిలీజ్ చేశారు. చైనీస్, పాశ్చాత్య టెక్నాలజీ ద్వారా నిర్మించిన మానిటరింగ్ నెట్వర్క్‌తో ప్రజలపై నిఘా పెడుతున్నట్లు ఆమ్నెస్టీ పేర్కొన్నది. పాకిస్థాన్‌లో పొలిటికల్, మీడియా స్వేచ్ఛపై ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి.లాఫుల్ ఇంటర్‌సెప్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎల్ఐఎంఎస్) ద్వారా సుమారు 40 లక్షల మొబైల్ ఫోన్లను ట్యాపింగ్ చేసే సామర్థ్యం పాకిస్థాన్ నిఘా ఏజెన్సీలకు ఉన్నట్లు తెలుస్తోంది. డబ్ల్యూఎంఎస్ 2.0 ఫైర్‌వాల్ ద్వార సుమారు 20 లక్షల యాక్టివ్ యూజర్లను ఒకేసారి స్తంభింపచేసే అవకాశాలు ఉన్నట్లు ఆమ్నెస్టీ పేర్కొన్నది. రెండు రకాల మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయని, కాల్ ట్యాపింగ్.. టెక్ట్సలను ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తెలుసుకోవచ్చు అని, దేశవ్యాప్తంగా వెబ్‌సైట్లు, సోషల్ మీడియాను బ్లాక్ చేసే విధంగా టెక్నాలజీ కూడా ఉందని ఆమ్నెస్టీ చెప్పింది.ఎల్ఐఎంఎస్ సాఫ్ట్‌వేర్‌కు కనెక్ట్ కావాలని దేశంలోని నాలుగు మొబైల్ ఆపరేటర్లకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని ఆమ్నెస్టీ టెక్నాలజీ నిపుణుడు జూరీ వాన్ బెర్జ్ తెలిపారు.


# నిర్ణీత సమయంలోగా తేల్చాలి!

### గవర్నర్లు బిల్లులకు ఆమోదం తెలపడంపై సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలిపే అధికారాలను నియంత్రించే ఆర్టికల్ 200లో 'సాధ్యమైనంత త్వరగా' అనే పదం లేకపోయినా గవర్నర్లు నిర్ణీత సమయంలో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు మంగళవారం పేర్కొంది. అసెంబ్లీలో ఆమోదించి పంపిన బిల్లులకు గవర్నర్ సమ్మతించడానికి, రాష్ట్రపతికి నివేదించడానికి కోర్టు నిర్దేశిత కాలపరిమితి విధించవచ్చా? అన్న అంశంపై ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముందు 8వ రోజు విచారణ కొనసాగింది.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు సంబంధించి గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 200 వివరించిందని, దాని ప్రకారం గవర్నర్లు బిల్లుకు ఆమోదం తెలపాలి, లేదా ఆమోదాన్ని నిలువరించాలి, పునః పరిశీలన కోసం, లేదా నిలిపివేత కోసం రాష్ట్రపతికి పంపాలని కోర్టు తెలిపింది. గవర్నర్ నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసుకు సంబంధించిన వాదనలను సెప్టెంబర్ 10న ముగించాలని ధర్మాసనం నిర్ణయించింది.

# బ్రిటన్‌లో 20 వేల మంది భారతీయుల బహిష్కరణ !



**లండన్: ప్రజా స్వేచ్ఛ**
వలసదారుల విషయంలో యూకే ప్రభుత్వం కఠినమైన ఆంక్షలకు తెరలేపింది. వీసా గడువు దాటి తమ దేశంలో ఉంటున్న 20,706 మంది భారతీయులను స్వదేశానికి పంపుతామంటూ హెచ్చరికలు జారీచేసింది. యూకే హోం మంత్రి షబానా మహమూద్ తమ దేశంలో ఉంటున్న భారతీయులు, పాకిస్థానీలు, నైజీరియన్లకు హెచ్చరికలు జారీ చేశారు.ఆయా దేశాలు బ్రిటన్‌లోని అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి నిరాకరిస్తే లేదా ఆలస్యం చేస్తే కొత్త వీసా ఆంక్షలను ఎదుర్కోవలసి ఉంటుందని మహమూద్ హెచ్చరించారు. ఆయా దేశాలతో దౌత్యపరమైన ఉద్రిక్తతలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆమె చెప్పారు.

# కాలమే సమాధానం చెబుతుంది

### ఆశ లేకపోతే జీవితమే లేదు సీఎం పదవిపై డీకే వ్యాఖ్యలు



**బెంగళూరు,ప్రజా స్వేచ్ఛ**
కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై కన్నేసిన ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. 'కాలమే సమాధానం చెబుతుంది. ఆశ లేకపోతే జీవితమే లేదు. నాయకత్వ మార్పుపై పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుంది' అని డీకే శివకుమార్ అన్నారు.మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా అంగీకరిస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలం ఐక్యతలో ఉందని, డీకే, సీఎం సిద్ధరామయ్య వంటి కొందరిపై ఆధారపడి లేదని అన్నారు. పార్టీలో గ్రూపు రాజకీయాలను ఆయన కొట్టిపారేశారు.

# విటులపై కేసు నమోదు చేయొచ్చు

**త్రివేంద్రం ప్రజా స్వేచ్ఛ**
వ్యభిచార గృహంలో సెక్స్‌వర్కర్ నుంచి సేవ పొందుతున్న విటుడిపై అనైతిక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద కేసు నమోదు చేయవచ్చునని కేరళ హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. ఎందుకంటే అలాంటి సేవలకు చెల్లింపులు వ్యభిచారాన్ని ప్రేరేపించడమే అవుతుందని పేర్కొంది. సెక్స్ వర్కర్లను వాణిజ్య లావాదేవీలలో వస్తువుగా పరిగణించ రాదని జస్టిస్ వీజీ అరుణ్ కీలక తీర్పు చెప్పారు.వ్యభిచార గృహాలలో సేవలు కోరుతున్న విటులు సెక్స్ వర్కర్ల దోపిడీలో చురుకైన భాగస్వాములు కాబట్టి, వారిని కేవలం కస్టమర్లుగా పరిగణించలేమని తెలిపారు. ఒక





వ్యక్తిని వినియోగదారుడిగా పరిగణించాలంటే అతను ఏదైనా వస్తువు లేదా సేవలను కొనుగోలు చేయాలని, అయితే సెక్స్ వర్కర్‌ను ఒక వస్తువుగా, ఆమె అందించే లైంగిక సుఖం ఒక సేవగా పరిగణించలేమని తెలిపింది. అలాంటి వృత్తిలో ఉన్న వారిని మానవ అక్రమ రవాణా ద్వారా తీసుకువచ్చి బలవంతంగా ఆ వృత్తిని చేయిస్తుంటారని, వారు ఒక విధంగా బాధితులేనని ఆయన తీర్పులో పేర్కొన్నారు. విటుడు తాను పొందే సేవలకు సొమ్ము చెల్లించినప్పటికీ అది ఎక్కువ భాగం వ్యభిచార గృహ నిర్వాహకులకే చేరుతుందన్నారు. కేసు వివరాల్లోకి వెళితే.. ఒక వ్యభిచార గృహంలో సెక్స్‌వర్కర్ నుంచి సేవలు పొందుతున్న తనపై కేసు పెట్టారని ఒక వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. తాను కస్టమర్‌గా వారి వద్దకు వెళ్లి సేవలు పొందానని వాదించాడు.

# భారత్ దిగిరాక తప్పదు!..

### ట్రంప్ ఆర్థిక సలహాదారు వ్యాఖ్యలు


**వాషింగ్టన్,ప్రజా స్వేచ్ఛ**
అమెరికాతో వాణిజ్య చర్చల కోసం ఏదో ఒక సమయంలో భారత్ దిగిరాక తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో అంచనా వేశారు. భారత్ దిగిరాని పక్షంలో అది ఆ దేశానికే మంచిది కాదని రియల్ అమెరికాస్ వాయిస్ షోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన బెదిరించారు.భారత్ వస్తువులపై విధించిన రెట్టింపు సుంకాలను ప్రస్తావిస్తూ భారత్‌ని సుంకాల మహరాజుగా ఆయన ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఏ దేశంపై విధించనంత భారీ సుంకాన్ని అమెరికా భారత్‌పై విధించిందనడంలో ఎటువంటి సందేహం



లేదని, భారత్‌తో అలా వ్యవహరించక తప్పడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేయడానికి ముందు వరకు ఏదో ఒకటి రెండు చుక్కలు తప్పితే భారత్ ఏనాడూ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయలేదని ఆయన అన్నారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురుతో భారత్ లాభాలు గడిస్తుంటే అమెరికన్లు మాత్రం యుద్ధం కోసం తమ సంపాదనను పంపాల్సి వస్తోందని నవారో వ్యాఖ్యానించారు. ఏదో ఒక సమయంలో భారత్ కూడా దిగిరాక తప్పదు. అలా జరగకుండా రష్యా, చైనాతోనే జత కట్టాలని భారత్ భావిస్తే అది భారత్‌కే మంచిది కాదు అని ఆయన వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే అది యావత్ శాంతికి మంచి చేస్తుందని ఆయన చెప్పారు.

# భారత్‌లో 100 మందికిపైగా ఒరాకిల్ ఉద్యోగులపై వేటు

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఒకటైన 'ఒరాకిల్' భారతీయ టెక్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. భారత్‌లోని ఈ సంస్థకు చెందిన కార్యాలయాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగుల తొలగింపు ప్రారంభమైంది. గత వారం రోజుల్లో దాదాపు 100మందికిపైగా భారతీయ ఉద్యోగులను ఒరాకిల్ ఇంటికి




పంపినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.క్లౌడ్ కంప్యూటింగ్ సహా వివిధ బృందాల్లో వందల మందిని తొలగించినట్టు ఉద్యోగంలో కొనసాగుతున్న వారి స్థానాలకు కూడా గ్యారెంటీ లేదని, కృత్రిమ మేధ వినియోగం, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఉద్యోగాల కోతను కంపెనీ చేపట్టినట్టు ఒరాకిల్ ఉద్యోగి ఒకరు చెప్పారు.

## హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.1500 కోట్ల ఆర్థికసాయం

(మొదటి తరువాయి)

కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## కేసీఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

(మొదటి తరువాయి)

సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.

## రణరంగంగా నేపాల్..

(మొదటి తరువాయి)

ఇళ్లే లక్ష్యంగా దాడులు చేశారు. వారి ఇళ్లకు నిప్పుపెట్టారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని ఝలానాథ్ ఖానల్ నివాసానికి కూడా నిప్పంటించారు. ఆ మంటల్లో ఖానల్ సతీమణి రాబి లక్ష్మి చిత్రకార్‌కు తీవ్రంగా కాలినగాయాలయ్యాయి. దాంతో ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యుల ధృవీకరించారు. కాగా రాబి లక్ష్మి చిత్రకార్‌ను ఆందోళనకారులు బలవంతంగా ఇంట్లోపెట్టి నిప్పంటించారని ప్రధాని ఖానన్ కుటుంబసభ్యులు ఆరోపించారు. నిరసనల సందర్భంగా పోలీసులకు, నిరసనకారులకు మధ్య జరిగిన ఘర్షణల్లో రెండో రోజైన మంగళవారం కూడా ఇద్దరు మరణించారు. దాంతో మృతిచెందిన మొత్తం నిరసన కారుల సంఖ్య 22కు పెరిగింది.

## ముగ్గురు సైనికుల వీరమరణం..!

(మొదటి తరువాయి)

మైనస్ 60 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోతాయి. దాంతో ఇక్కడ సైనికులు మంచు తుఫానుతో ఇబ్బందులుపడుతుంటారు. తీవ్రమైన చలి కారణంగా పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు పలు సమస్యలు ఉంటాయి. సియాచిన్ గ్లేసియర్ ఇండో–పాక్ నియంత్రణ రేఖకు సమీపంలో 78 కిలోమీటర్ల విస్తరించి ఉంటుంది. ఒక వైపు పాకిస్తాన్, మరొక వైపు చైనా సరిహద్దు అక్సాయ్ చిన్ ఉంటుంది. వ్యూహాత్మకంగా సియాచిన్ గ్లేసియర్ భారత్‌కు కీలకం. 1984కి ముందు.. ఇక్కడ భారత సైన్యం ఉండేది కాదు. 1972 సిమ్లా ఒప్పందంలో సియాచిన్ ప్రాంతాన్ని బంజరు భూమిగా ప్రకటించారు. కానీ, ఒప్పందంలో రెండుదేశాల మధ్య సరిహద్దులను నిర్ణయించలేదు. 1984 సంవత్సరంలో పాకిస్తాన్ సియాచిన్‌ను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా భారత్‌కు నిఘా సమాచారం అందింది. ఆ తర్వాత 1984 ఏప్రిల్ 13న భారత్ తన సైన్యాన్ని మోహరించింది. ఈ ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోవడానికి సైన్యం ఆపరేషన్ మేఘదూత్‌ను ప్రారంభించింది.సియాచిన్ గ్లేసియర్ ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ , అక్సాయ్ చిన్ షాక్స్‌గామ్ లోయలకు ఆనుకొని ఉంటుంది. వీటిని పాకిస్తాన్ 1963లో చైనాకు అప్పగించింది. ఇది భారతదేశానికి వ్యూహాత్మకంగా ఎంతో ముఖ్యమైంది. శత్రువుల కార్యకలాపాలపై నిఘా వేసి ఉండవచ్చు. ఈ ప్రదేశం లేహ్ నుంచి గిల్గిట్ వరకు ఉన్న మార్గాలను సైతం నియంత్రిస్తుంది. సైన్యంపరంగా, వ్యూహాత్యకంగా ఈ గ్లేసియర్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

(మొదటి తరువాయి)

కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷–పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷–పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు–, షామియానా తదితర ఏర్పాట్లు– చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు– తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు– చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు– ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

(మొదటి తరువాయి)

ఓటు– హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ– చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ– చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్–101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు– హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు– చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు– హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు– ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు– వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు– సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు–బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

(మొదటి తరువాయి)

వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు– ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు– అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు–, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# గ్రూప్ 1 పేపర్లు మళ్లీ దిద్దండి

(మొదటి తరువాయి)

వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.(గ్రూప్–1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపికైన అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ–జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు– జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ–జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

(మొదటి తరువాయి)

సాక్ష్యాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్–1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్ష్యాధారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు–న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్–1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్–1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ఆర్‌టిసీ కొత్త పథకం యాత్రాదానం

(మొదటి తరువాయి)

శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తో పాటు– ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు– చేసింది. వ్యక్తులతో పాటు– ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్‌జిఓలు స్పాన్సర్ చేసి అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటు–ంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఎసి, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు– చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటు–ంది.స్థానిక ఆర్‌టిసి డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్‌టిసి హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000, 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్‌టిసి అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు. యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తున్న ఆర్‌టిసి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటు–ందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు.

# సంపాదకీయం

## స్థానిక సమరంపై మీనమేషాలు

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్‌ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టించడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్భీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# విద్యాభివృద్ధికి సహకరించండి

**కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**
**యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం**
**ఈ వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించి ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి మినహాయించాలి**




**న్యూఢిల్లీ ,ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ విద్యారంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్న కృషికి అన్ని విధాలుగా సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. విద్యారంగంలో సంస్కరణల కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 30వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చేస్తున్న ఈ వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడిక్కడ నార్త్ బ్లాక్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి పెంపు, గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులకు లోన్ల రీస్ట్రక్చర్, ఇతర ఆర్థిక అంశాలపై చర్చించారు.

**రూ.30 వేల కోట్లతో విద్యా రంగ అభివృద్ధి ప్రణాళిక**

తెలంగాణలో దాదాపు రూ.30 వేల కోట్లను విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్టు చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఇప్పటికే నాలుగు స్కూళ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని అన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్టు తెలిపారు.

**గత ప్రభుత్వ అప్పులను రీస్ట్రక్చర్ చేయండి**

గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. ఆ వడ్డీల చెల్లింపులతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర భారం పడుతోందని తెలిపారు. అందువల్ల వాటిరీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. కాగా తమ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**కాళోజీకి ఘన నివాళి**


ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళు లర్పించారు. తన అధికారిక నివాసంలో కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఉభయ సభ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల, రఘురామ సహాయం, సురేష్ షట్కర్, కడియం కావ్య, రేణుకా చౌదరి, అభిషేక్ మను సింఘ్వీ, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం సీఎం ఎంపీలతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియా బ్లాక్ తరపున ఉప రాష్ట్రపతి ఎన్నికల బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని దిశా నిర్దేశం చేశారు. అలాగే రాష్ట్రానికి సంబంధించి అభివృద్ధి, ఇతర అంశాలపై సమాలోచనలు చేశారు. అనంతరం పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కాసేపు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలతో ముచ్చటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌లో స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకం గా కలిశారు.రాజకీయాలకతీతంగా పలు అంశాలపై స్పీకర్‌తో చర్చించారు.




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# 99 శాతం మంది చదువుకున్నవారే..
# సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా హిమాచల్ ప్రదేశ్

**షిమ్లా,ప్రజా స్వేచ్ఛ**
ప్రకృతి వైపరీత్యాలు, ఆకస్మిక వరదలతో వార్తల్లో నిలిచే హిమాచల్ ప్రదేశ్ . దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన నాలుగో రాష్ట్రంగా నిలిచింది. రాష్ట్రంలో అక్షరాస్యత రేటు 99.3 శాతానికి చేరుకుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇది జాతీయ సగటు (95 శాతం) కంటే అధికమని వెల్లడించింది. దీంతో మిజోరం, గోవా, త్రిపుర, లడఖ్ (కేంద్ర పాలిత ప్రాంతం) సరసన నిలిచింది. పూర్తిస్థాయిలో అక్షరాస్యత సాధించిన తొలి కేంద్ర పాలిత ప్రాంతంగా లడఖ్‌ను 2024, జూన్ 24న ప్రకటించారు. ఈ ఏడాది మే- జూన్ మధ్య కాలంలో మిజోరం (98.2 శాతం), గోవా (99.5 శాతం), త్రిపుర (95.6 శాతం)




రాష్ట్రాలు పూర్తి అక్షరాస్యత సాధించినట్లు గుర్తించారు. తాజాగా హిమాచల్ ప్రదేశ్ కూడా సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రాల జాబితాలో చేరింది.7 శాతం అక్షరాస్యత రేటు నుంచి సంపూర్ణ అక్షరాస్యతకు చేరుకోవడంలో అనేక సవాళ్లు ఉన్నాయని, అయినప్పటికీ నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సుఖు తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా మారుస్తామని చెప్పారు. కాగా, ఒక రాష్ట్రంలో 95 శాతం లేదా అంతకంటే ఎక్కువ జనాభా అక్షరాస్యులుగా మారినప్పుడు, దానిని సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా ప్రకటిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రం కేరళ (94.0 శాతం).

# ట్రంప్ సుంకాలతో 0.5 % తగ్గనున్న జీడీపీ

## సీఈఏ అనంత నాగేశ్వరన్ అంచనా

**న్యూఢిల్లీ,,ప్రజా స్వేచ్ఛ**
: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల కారణంగా భారత స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) ఈ ఏడాది అర్ధశాతం తగ్గవచ్చని కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారు(సీఈఏ) వీ అనంత నాగేశ్వరన్ తెలిపారు. ఈ అదనపు సుంకాలు స్వల్పకాలిక పరిణామం అవుతుందన్న ఆశాభావాన్ని




బ్లూమ్‌బర్గ్ టీవీకి చెందిన హస్లిండా అమీన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తం చేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అదనపు సుంకాలు ఎంతకాలం ఉంటాయన్న అంశాన్ని పక్కనపెడితే దీని ప్రభావం భారత జీడీపీపై 0.5 శాతం నుంచి 0.6 శాతం వరకు ఉండవచ్చని ఆయన చెప్పారు. అయితే ఈ సుంకాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగితే దాని ప్రభావం మరింత తీవ్రంగా ఉండి భారత్‌కు ప్రధాన ముప్పుగా పరిణమించవచ్చని ఆ యన ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 2026తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ పెరుగుదల 6.3 శాతం–6.8 శాతం ఉంటుందన్న ప్రభుత్వ అంచనాకు తాను కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు.

# గ్రూప్ 1పై హైకోర్టు సంచలన తీర్పు.. మెయిన్స్ ఫలితాలు రద్దు!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీ గ్రూప్ 1పై బుధవారం (సెప్టెంబర్ 9) సంచలన తీర్పు వెలువరించింది. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను ధర్మాసనం రద్దు చేసింది. ఈ మేరకు గ్రూప్1 మెయిన్స్ ఫలితాలను హైకోర్టు రద్దు చేసింది. మెయిన్స్ పేపర్లను రీవాల్యుయేషన్ చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. రీవాల్యుయేషన్ ఆధారంగా ఫలితాలు వెల్లడించాలని టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఒక వేళ రీవాల్యుయేషన్ సాధ్యంకాకపోతే పరీక్షలు మళ్లీ నిర్వహించాలన్న కోర్టు తెలిపింది. మార్చి 10న ఇచ్చిన గ్రూప్ ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఈ మేరకు హైకోర్టు రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను వచ్చే 8 నెలల్లోపు పూర్తిచేయాలని తెలిపింది. అలాచేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుతో గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే సర్టిఫికెట్ల ధృవీకరణ పూర్తయింది. తుది నియామకాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ దశలో హైకోర్టు తీర్పుతో గ్రూప్-1 నియామకాల వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత TGPSC సమీక్ష చేపడుతుంది. ఆ తర్వాత ఎలాంటి నిర్ణయం ఉంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.కాగా ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి మరోసారి నిర్వహించాలని 20 మంది అభ్యర్థులు ఈ పిటీషన్లలో కోరారు. మరోవైపు ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలను వెల్లడించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా పూర్తి చేసింది. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయరాదంటూ మరికొందరు ఎంపికైన అభ్యర్థులు వేర్వేరుగా పిటీషన్లను దాఖలు చేశారు. ఇక హైకోర్టులో దాఖలైన అన్ని పిటీషన్లపై వాదనలు ముగిశాయి. మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు నేతృత్వంలోని ధర్మాసనం ఇప్పటికే విచారణ పూర్తి చేసింది. జులై 7న ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఇప్పటికే గ్రూప్ 1 పరీక్షల ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ హైకోర్టులో కేసు విచారణ దృష్ట్యా కమిషన్ నియామక ఉత్తర్వులను పెండింగ్‌లో పెట్టింది. అయితే అనూహ్యంగా హైకోర్టు గ్రూప్ 1 ఫలితాలను రద్దు చేస్తూ ఈ రోజు తీర్పు ఇచ్చింది.

## కొప్పు భాషకు ఘనంగా సన్మానం



**యాచారం-ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి గా నిన్న నియమించబడిన యాచారం మండల నివాసి కొప్పు బాష ని వారి నివాసం లో మరి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేసిన బిజెపి నాయకులు కార్యాకర్తలు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాష మాట్లాడుతూ... సీనియర్ నాయకుల ఆశీస్సులతో మరియు నాయకులు కార్యకర్తలు పనిచేయడం వల్ల ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మీ అందరి గెలుపు గురించి కష్టపడుతనని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి , గోగికర్ రమేష్ , గొల్లపల్లి జంగయ్య గౌడ్ , పగడాల శ్రీశైలం ,మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ,ఉపాధ్యక్షులు పత్తి రాజు , గౌర లక్ష్మన్ , ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ బొడ్డు బాష ,అధికార ప్రతినిధి సాటు మల్లేష్, ఓబీసీ మోర్చా,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు పల్లపు నరేష్ , సపవత్ గణేష్ నాయక్, తో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు తనిఖీ




**దేవరకొండ,ప్రజా స్వేచ్ఛ**

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ పిలుపుమేరకు నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం ,బూత్ నెంబర్ 110.111 లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమి ఆధ్వర్యంలో మైనంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో ఉన్న అందరకీ ఓటు ఉందా లేదా అనేది చూసారు.అలాగే డబల్ ఓటును మరియు చనిపోయిన వారి ఓట్లను గుర్తించి వాటిని తొలగించాలని అధికారులకు పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్.నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి వెంకటయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై పీడీ యాక్ట్ కేసు

### చర్లపల్లి జైలుకు తరలింపు




**గణపురం, ప్రజా స్వేచ్ఛ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు. కరీంనగర్‌కు చెందిన జంగేడు గ్రామస్తుడు దురిశెట్టి నిరంజన్ (వయస్సు 28) ఇటీవల జరిగిన అనేక దొంగతనాల కేసుల్లో ప్రధాన నిందితుడిగా గుర్తించబడి, పోలీసులకు సవాల్‌గా మారాడు. పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి, ప్రివెంటివ్ డిటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. భూపాలపల్లి ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

## రామేశ్వర్ రెడ్డి కి 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన

**-డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**

**వనపర్తి:-ప్రజా స్వేచ్ఛ**



వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు .వెంకటాపురం గ్రామానికి చెందిన రామేశ్వర్ రెడ్డి వారికి వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రామేశ్వర్ రెడ్డి వారిని శాలువా కప్పి సన్మానించి ఇలాంటి పుట్టినరోజు వేడుకలుమరెన్నో జరుపుకోవాలని 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుడు మీకు ,మీ కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, గోపాల్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**విద్యార్థుల భద్రత, సౌకర్యాలు, మానసిక స్థితిగతుల పై ప్రత్యేక శ్రద్ధ.**



**డోన్ -ప్రజా స్వేచ్ఛ**

పట్టణంలోని శ్రీరామ్ నగర్ బి.సి. హాస్టల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎం.పి.సి చదువుతున్న విద్యార్థి శ్యామ్ సుందర్ సోమవారం ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన పై డోన్ శాసనసభ్యుడు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడి సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఆరా తీశారు. విద్యార్థుల సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత, సౌకర్యాలు, మానసిక స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ ఎ.పి.ఎ జి.యం



**రామగిరి.-ప్రజా స్వేచ్ఛ**

ఈ నెల 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల లోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో విధులు నిర్వహిస్తు 2025 సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు మాసం వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు.కావున పి సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని,ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి,వారి కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

## భారీ బందోబస్తు నడుమన రైతులకు యూరియా సరఫరా

**జైపూర్,ప్రజా స్వేచ్ఛ**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో డి సి ఎం సి కేంద్రంలో జైపూర్ ఎస్సై శ్రీధర్ సమక్షంలో యూరియా సరఫరా.యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా యూరియా దొరకలేదు. అన్నారు ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టింది వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదు అన్నారు. ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారు.



మళ్లీ లారీ రావడానికి వారం పడతదో పది రోజులు పడుతదో అని రైతుల నిరాశ చెందుతున్నారు. రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో మంచిర్యాల జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే ఈ జైపూర్ ప్రాంత రైతులకు సకాలంలో యూరియా లారీలు వచ్చే విధంగా చర్యలు తీసుకొని మిగిలిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని అన్నారు. రైతులందరికీ యూరియా సరఫరా చేయాలని రైతులను ఈ విధంగా ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పాల్వంచ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.



**పాల్వంచ- ప్రజా స్వేచ్ఛ**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి మండలాధ్యక్షులు పోసు అనిల్ ఆధ్వర్యంలో దేశంలో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేందుకు జీఎస్టీని తగ్గించి దేశ ప్రజలకు ఉపశమనం కలిగించినందున నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలుపుతూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోట బాలరాజు జిల్లా కార్యదర్శి నరసింహాచారి మండలకార్యదర్శిలు శ్రీనివాస్ చారి, సామగంజి నరేష్ మండల ఉపాధ్యక్షులు ఉమాపతి బీజేవైఎం ప్రెసిడెంట్ సత్యం కిసాన్ మోర్చా అధ్యక్షులు నర్సారెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షులు నారాయణ బాలయ్య శ్రీకాంత్ దుర్గయ్య పరిచయ వెంకట్ రాజేందర్ సత్యనారాయణ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాలోజి సేవలు చిరస్మరణీయం


**-డిఆర్ఓ భుజంగరావు.**



**మెదక్ జిల్లా-ప్రజా స్వేచ్ఛ**
స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాలోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని డి ఆర్ ఓ భుజంగరావు అన్నారు.కాలోజి జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలోజి వ్యక్తిత్వం, రచనలు ప్రజాస్వామ్య, నైతిక విలువలకు ప్రతిరూపమని పేర్కొన్న యువత ఆయన ఆలోచనలనుంచి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ సంబంధిత అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సీజ్ చేసిన నల్లబెల్లాన్ని రైతులకు కేటాయించండి

**-రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి**



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
రైతులు సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగిస్తున్న నల్లబెల్లాన్ని, ఎక్సైజ్ శాఖ సీజ్ చేసిన తర్వాత వృథాగా పారబోసే బదులుగా తక్కువ ధరకు రైతులకు అందించాలని రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశమై ఈ ప్రతిపాదనను వివరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇటీవల రైతు కమిషన్ పర్యటన సందర్భంగా, నల్లబెల్లం ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్న రైతుల సమస్యలు కమిషన్ దృష్టికి వచ్చాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీజ్ చేసిన నల్లబెల్లాన్ని అడవుల్లో పారబోసే బదులుగా రైతులకు అందిస్తే సాగుకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కొదండరెడ్డి వెల్లడించారు. సమావేశంలో కమిషన్ సభ్యులు భూమి సునీల్, మెంబర్ సెక్రటరీ గోపాల్, కమిషన్ అధికారి హరివెంకట ప్రసాద్, ఆదర్శ రైతు కోటిరెడ్డి పాల్గొన్నారు.

## మంథని లో జోనల్ స్థాయి 69వ ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు

**మంథని,**
**ప్రజా స్వేచ్ఛ**




మంథని,ముత్తారం,రామగిరి కమాన్పూర్ మండలాల నుండి వచ్చిన కబడ్డి,ఖోఖో అండర్ 14, అండర్ 17 ఇయర్స్ జట్ల మధ్య మంగళవారం రోజు హెూరా హెూరీగా జరిగిన పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో టీఎస్ ఆర్ డబ్ల్యూ గురుకులం ఫస్ట్ ప్రైస్,కృష్ణవేణి సెంటినరీ కాలనీ సెకండ్ ప్రైజ్,కబడ్డీలో అండర్ 17 ఫస్ట్ ప్రైస్,టీఎస్ ఆర్ డబ్ల్యు సెకండ్ ప్రైజ్,గుంజపడుగు17 ఖోఖో లో ఫస్ట్ ప్రైస్ టీఎస్ ఆర్ డబ్ల్యు,సెకండ్ ప్రైస్ గుంజపడుగు టీం ప్లేయర్స్ సాధించారని మంథని జోన్ సెక్రటరీ కొమురోజ్ శ్రీనివాస్ తెలిపారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుబ్బాకలో ఘనంగా కాళోజి జయంతి

**దుబ్బాక ప్రజా స్వేచ్ఛ**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం తెలుగు శాఖ మరియు ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ప్రొఫెసర్ కె, భవాని గారు పాల్గొని తెలంగాణ భాష ఔనత్యాన్ని మహనీయుల ఆశయాలను తెలియజేస్తూ, అంతరించిపోతున్న తెలంగాణ పదాలను తెలంగాణ మాధుర్యాన్ని గుర్తు చేసుకున్నారు." అన్య భాషలు నేర్చు ఆంధ్రము మరిచేవు" అన్న కాళోజి గారి మాటలను గుర్తు చేస్తూ, సందర్భానికి అనుగుణంగా వేరే భాష తప్పనిసరి ఉన్న చోటు తప్ప మిగిలిన అన్నిచోట్ల తెలంగాణ భాషను ఉపయోగించాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ గారు



మాట్లాడుతూ " చావు నీది పుట్టక నీ బతుకంతా దేశానిది" అన్న కాళోజి కవితని గుర్తు చేస్తూ కాలేజీ గురించి మన తెలంగాణ భాష గురించి ఆయన పోరాడిన విధానాన్ని వివరిస్తూ, అన్ని భాషల్ని గౌరవిస్తూనే మన భాషను నేర్చుకోవాలని చెప్పారు. ఇంగ్లీష్ అధ్యాపకులు వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ భాష చచ్చిపోకుండా ఉండడానికి పదాలను విస్తృతంగా వాడడం రావడం నేర్చుకోవాలని అది ఒక అభ్యాసంగా మారాలని తెలంగాణ భాషని వినియోగించుకోవాలని కోరారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి, వెంకటేష్ మాట్లాడుతూ " బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష రావాలి " అన్న కాలోజీ నారాయణ రావు గారి మాట నిజం చేస్తూ, తెలంగాణ మండలికం పుస్తకాల్లోకి ప్రచురించబడాలని, అప్పుడే భాషకు సార్థకత లభిస్తుందని భవిష్యత్ తరాలకు అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు, అంజనేయులు, రాజశేఖర్, చందన, మరియు అధ్యాపకేతారాలు సాయి కృష్ణ, రాజు, ఇమ్రాన్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం

**- దేవిశెట్టి శ్రీనివాస్**



**కరీంనగర్,-ప్రజా స్వేచ్ఛ**
తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను సాకారం చేయడమే తమ లక్ష్యమని దేవిశెట్టి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం గణేష్ నగర్‌లోని స్వగృహంలో స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి పితృయజ్ఞం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29న, తల్లి దేవిశెట్టి రాజమణి జనవరి 17న పరమపదించారని, ఒకే ఏడాదిలో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోవడం కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయడమే వారికిచ్చే నిజమైన నివాళి అని శ్రీనివాస్, ఆంజనేయులు, నవీన్ కుమార్, తోట అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ & పి ఆర్ మాజీ డైరెక్టర్ బి. రాజమౌళి, ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్, పలువురు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళికి ఘనంగా నివాళులు అర్పించారు.

## శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు షేక్ ఫరూక్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**
శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరూక్ తన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కుటుంబ సభ్యులుతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏ ఏ ఎఫ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ సమస్త ద్వారా అనాధ పిల్లలకు భోజనాలు, స్వీట్స్ పంపిణీ చేయడం విశేశాం, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. ఫరూక్ మాట్లాడుతూ నాకు చాలా సంతోషంగా ఉంది ఇల అనాధ పిల్లలతో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకు దేవుడిచ్చిన వారమని అన్నారు, నాకు వీలున్నప్పుడల్లా నాతోటి స్నేహితులతో కలిసి వీలైనంతవరకు అనాధ పిల్లలకు నాకు అయినంత సహాయం చేస్తానని చెప్పుకొచ్చారు.

## జగదీశ్వర్ రెడ్డి వారి మాతృమూర్తి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన మాజీ మంత్రి

**వనపర్తి -ప్రజా స్వేచ్ఛ**
పెద్దమందడి మండలంకి చెందిన మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి వారి మాతృమూర్తి కి" శే కౌసల్యమ్మ 5 వ సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సేనాపతి, చిత్తూరు కృష్ణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెల్టూర్ పుషయ్య, మనిగిల్ల శ్రీను అల్వాల బాల్ రెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కవి,ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి.



**మెదక్ జిల్లా-ప్రజా స్వేచ్ఛ**
జాతీయ కవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస ఈ కార్యక్రమంలో పాల్గొని, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాళోజీ తెలంగాణకు కవిత్వం ద్వారా ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహానుభావులు అని పేర్కొన్నారు. ఆయన రచనలు సామాజిక చైతన్యాన్ని పెంపొందిచేలా, ప్రజా హక్కుల కోసం నడిపించేలా ఉంటాయని గుర్తుచేశారు. ఉద్యమకారుడిగా, కవిగా ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.జిల్లా పోలీసులు తమ విధుల్లో ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా తీసుకుని, కాళోజీ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్ సందీప్ రెడ్డి మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు ఆర్ఐ లు రామకృష్ణ , శైలందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కోల ఉమేష్

**ఘనంగా సత్కరించిన తహసిల్దార్. ఎంపీడీవో. ఎంఈఓ. ప్రధానోపాధ్యాయులు**



**జగిత్యాల-ప్రజా స్వేచ్ఛ**
జగిత్యాల జిల్లా మండలం కొడిమ్యా ల గ్రామం కొనాపూర్ లో ఎం పి పి ఎస్ పాఠశాల లో 23 సంవత్సరాల సుదీర్ఘ బోధనా అనుభవంతో ఎస్ జి టి సైన్స్ ఉపాధ్యాయుడు గా పని చేసి మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న కొల ఉమేష్ నీ స్థానిక మండల విద్యాధికారి శ్రీనివాస్ , ఎంపీడీవో మేడమ్ స్వరూప , మండల తాశీల్దారు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జైపూర్ పాఠశాల,హాస్టల్ మిగిలిన సీట్లకు భర్తీ ప్రకటన

**జైపూర్, ప్రజా స్వేచ్ఛ**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ జైపూర్ పాఠశాల యందు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు హాస్టల్ వసతితో గర్ల్స్ 20 సీట్లు బాయ్స్ 20 సీట్లు కలవు ఔత్సాహిక విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు సెప్టెంబర్ 15వ తారీఖు లోగ జైపూర్ పాఠశాల యందు సంప్రదించగలరు ప్రధానోపాధ్యాయులు జైపూర్ పాఠశాల. గెజిటెడ్ హెడమాస్టర్ పి. శ్రీనివాస్ జిల్లా పరిషత్ పాఠశాల జైపూర్ పేర్కొన్నారు.

## బిజినెస్

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.

### సెన్సెక్స్ 314 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 314 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 95పాయింట్లకుపైగా పెరిగాయి. ఐటీ స్టాక్స్ రాణించడంతో పాటు ఈ నెల చివరలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాల మధ్య ర్యాలీ కొనసాగింది. సెన్సెక్స్ 81వేల పాయింట్ల ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,129.69 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,927.97 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,181.37 పాయింట్లకు పెరిగింది. చివరకు 314.02 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 0.39 శాతం పెరిగి 24,868.60 పాయింట్ల వద్ద ముగిసింది. వరుసగా ఐదోరోజు మార్కెట్లు లాభపడ్డాయి. భారత్‌లో ప్రముఖ ఐటీ సేవల సంస్థ అయిన ఇన్ఫోసిస్ సెప్టెంబర్ 11న ఈక్విటీ షేర్లను తిరిగి కొనుగోలు చేసే ప్రతిపాదనను బోర్డు పరిశీలిస్తుందని చెప్పడంతో 5.03 శాతం లాభపడింది. టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ నష్టాల్లో ముగిశాయి.

# సామాన్యులకు పసిడి షాక్..

### ఒకే రోజు రూ.5వేలు పెరిగి.. జీవితకాల గరిష్ఠానికి పుత్తడి..!

పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతున్నాయి. తాజాగా ఒకేరోజు రూ.5వేలకపైగా పెరిగి తొలిసారిగా జీవితకాల గరిష్ఠానికి చేరాయి. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.5,080 పెరిగి తులానికి రూ.1,12,750కి పెరిగింది. డాలర్ బలహీనపడడంతో బంగారానికి డిమాండ్ పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. మరో వైపు వెండి ధరలు సైతం భారీగానే పెరిగాయి. రూ.2,800 పెరిగి కిలోకు రూ.1,28,800 పెరిగి రికార్డు స్థాయికి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో




పసిడి మంగళవారం ఔన్సుకు 3,659.27 డాలర్లకు చేరి జీవితకాల గరిష్ఠానికి చేరిందిఆ తర్వాత స్వల్పంగా తగ్గి 3,652.72 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. యూఎస్ డాలర్ బలహీనపడడం.. త్వరలో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందన్న అంచనాల మధ్య బంగారం వంటి సురక్షితమైన ఆస్తులపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. ఎంసీఎక్స్‌లో ప్రారంభంలో బంగారం, వెండి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో అక్టోబర్ ఫ్యూచర్ గోల్డ్ తులానికి రూ.429 లాభంతో రూ.1,08,947 వద్ద మొదలైంది. ఇదే క్రమంలో రూ.1,09,500 గరిష్ఠాన్ని తాకింది. కామెక్స్‌లో బంగారం 0.50శాతం లాభంతో 3654 డాలర్ల వద్ద.. ఎంసీఎక్స్‌లో 0.69శాతం లాభాలతో రూ.1,09,250 వద్ద ట్రేడ్ అయింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,10,290 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,01,100 వద్ద ట్రేడవుతున్నది. ఇక వెండి ధర కిలోకు 1.40లక్షలకు పెరిగింది.

# ఐపీవోకి ఎల్‌జీ!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌జీ అనుబంధ సంస్థయైన ఎల్‌జీ ఇండియా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది కూడా. ఈ ఐపీవో ద్వారా గరిష్ఠంగా రూ.15 వేల కోట్ల నిధులను సమీకరించాలనుకుంటున్నది. దీంతో ఈ ఏడాది వచ్చిన ఐపీవోల్లో ఇదే అతిపెద్దది కానుండటం విశేషం .ప్రస్తుతం స్టాక్ మార్కెట్ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న సంస్థ.. అక్టోబర్ నెల తొలి వారంలోనే సరైన సమయమని భావిస్తున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. గతేడాది డిసెంబర్‌లో సెబీకి దరఖాస్తు చేసుకున్న సంస్థకు ఈ ఏడాది మార్చిలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో వాయిదాపడుతూ వచ్చిన వాటా విక్రయం చివరి దశకు చేరుకున్నదని కంపెనీ వర్గాలు సూచనప్రాయంగా తెలిపాయి. దేశీయ సబ్సిడరీ సంస్థల్లో 15 శాతం లేదా 10.2 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించాలనుకుంటున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన రెండో అతిపెద్ద కొరియా కంపెనీగా ఎల్‌జీ నిలువనున్నది. మరోవైపు, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు 30 సంస్థలు ఐపీవోకి రాగా, మొత్తంగా రూ.60 వేల కోట్ల నిధులను సమీకరించాయి. ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద ఐపీవోల్లో హెచ్‌డీఈ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల నిధులను సేకరించింది. దీంతోపాటు వచ్చేకొన్ని నెలల్లో టాటా క్యాపిటల్ రూ.17,200 కోట్ల నిధులు సమీకరించనుండగా, గ్రోవ్, మీషో, ఫోన్‌పే, బోట్, వీవర్క్ ఇండియా, లెన్స్‌కార్ట్, షాడోఫాక్స్, ఫిజిక్స్ వాలా ఉన్నాయి.

# స్వదేశానికి పంత్..
# త్వరలోనే ఫిట్‌నెస్ టెస్టుకు రెడీ..!


భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ స్వదేశం చేరుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన పంత్.. అక్కడి నుంచి ఈమధ్యే ముంబైలో దిగాడు. వైద్య నిపుణులను కలిసిన పంత్ ఆలస్యం చేయకుండా ఫిట్‌నెస్‌పై దృష్టి సారించనున్నాడు. వెస్టిండీస్‌తో జరుగబోయే టెస్టు సిరీస్ లక్ష్యంగా పెట్టుకున్న పంత్ త్వరలోనేబెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరనున్నాడు. ఒకవేళ ఈ సిరీస్‌లోపు ఫిట్‌నెస్ సాధించకుంటే అక్టోబర్ -నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు ఈ డాషింగ్ బ్యాటర్ వెళ్లే అవకాశముంది.గాయం కారణంగా జట్టుకు దూరమైన పంత్ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటున్నాడు. త్వరగా కోలుకొని మైదానంలోకి దిగేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా అంటూ పోస్ట్‌లు పెడుతున్నాడు. ‘నేనొక విషయం అర్థం చేసుకున్నా. గతంలో మీరు ఎంతో బాధ పడి ఉండవచ్చు.. కానీ తాజాగా అయిన గాయం కూడా అంతే బాధిస్తుంది. నొప్పి ఎక్కువనిపించినా సరే




కోలుకునేందుకు కష్టపడాల్సిందే. అందుకే పాజిటివ్‌గా ఉండటం చాలా ముఖ్యం. మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకోవడం ఎంతో ఉపయోగపడుతుంది. స్వీయ నమ్మకంతో ఉంటూ.. మీరు జీవించాలనుకున్న దిశగా సాగాలి’ అని తన ఆలోచనల్ని పంచుకున్నాడీ వైస్ కెప్టెన్.నాకు లభిస్తున్న మీ ప్రేమ, ఆశీస్సులకు ధన్యుడిని. నేను ధ్రుఢంగా ఉండడానికి కారణం మీరే. నా పాదం ఎముక గాయం నయం కాగానే రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్తాను. ఓపికగా ఉండడం, నిపుణుల సూచలనల్ని పాటించడం, నా నుంచి 100 శాతం కృషి చేయడం, .. ఇవే నా ప్రాధాన్యాలు. దేశం తరఫున ఆడడం నా జీవితంలో ఎల్లప్పుడూ గర్వపడే క్షణమే. నాకెంతో ఇష్టమైన ఆటను మళ్లీ ఆడేందుకు ఆతృతగా ఉన్నాను’ అని పంత్ తాజా పోస్ట్‌లో వెల్లడించాడు.మూడు ఫార్మట్లలో కీలక ఆటగాడైన పంత్ మాంచెస్టర్ టెస్టులో గాయపడ్డాడు. ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడబోగా బంతి అతడి కుడి పాదానికి గట్టిగా తగిలింది. స్కానింగ్ పరీక్షల అనంతరం పాదంలో ఎముక విరిగినట్టు తేలింది. దాంతో.. డగౌట్‌కు చేరిన అతడు తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ ఠాకూర్ ఔటయ్యాక కుంటుతూనే క్రీజులోకి వచ్చాడు. 37 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఇన్నింగ్స్ కొనసాగించిన పంత్.. అర్ధ శతకం బాది వెనుదిరిగాడు. అయితే.. గాయం తీవ్రత కారణంగా చివరిదైన ఓవల్ టెస్టుకు పంత్ దూరమయ్యాడు.

# హాకాంగ్‌పై ఘన విజయం..
# ఆసియాకప్‌లో అఫ్గనిస్థాన్ సూపర్ బోణీ..!

ఆసియా కప్ ఆరంభ పోరులో అఫ్గనిస్థాన్ సూపర్ బోణీ కొట్టింది. పసికూన హాంకాంగ్ చైనాను రషీద్ ఖాన్ నేతృత్వంలోని కాబూలీ టీమ్ చిత్తుగా ఓడించింది. 94 రన్స్‌తో గెలుపొంది పాయింట్లు సాధించింది. గ్రూప్ బీలోని మొదటి మ్యాచ్‌లో తొలుత ఓపెనర్ సెడీఖుల్లా అటల్(73 నాటౌట్), ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్(53) అర్ధ శతకాలతో చెలరేగి భారీ స్కోర్ అందించారు. అనంతరం బౌలర్లు ఫజల్ హక్ ఫారూఖీ(2-16), గుల్బదిన్ నయీబ్(2-8) విజృంభించగా.. ఫీల్డర్లు రాణించారు. దాంతో.. హాకాంగ్ చైనా బ్యాటర్లు పరుగులు చేసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.ఆసియా కప్ మొదటి మ్యాచ్‌లో అఫ్గనిస్థాన్ అదరగొట్టింది. పసికూన హాంకాంగ్ చైనాను మట్టికరిపించి గ్రూప్ బీ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అఫ్గన్ నిర్దేశించిన 189 పరుగుల భారీ ఛేదనలో ఆదిలోనే హాకాంగ్ చైనాకు షాక్ తగలింది. ఇన్నింగ్స్ రెండో బంతికే వికెట్



పడింది. ఆపై ఇద్దరు రనౌట్ అయ్యారు. డైవింగ్ క్యాచ్ పట్టడంతో ఐదో వికెట్ పడింది.

పవర్ ప్లేలోనే సగం మంది పెవిలియన్ చేరినా బాబర్ హయత్ మాత్రం దూకుడు కొనసాగించాడు. కరీం జనత్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో జట్టు స్కోర్ 50 దాటించాడు. కానీ, అతడి పోరాటాన్ని ముగించాడు. ఆ తర్వాత రషీద్ ఖాన్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించి ఐజజ్ ఖాన్ వెనుదిరిగాడు. చివరి ఓవర్లో ఒకే ఒక రన్ మాత్రమే వచ్చింది. దాంతో.. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 94 పరుగులకే పరిమితమైంది.

**అటల్, అజ్మతుల్లా దూకుడు**

అసియా కప్‌లో ఆరంభ పోరులో అఫ్గనిస్థాన్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ సెడీఖుల్లా అటల్(73 నాటౌట్), ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్(53) అర్ధ శతకాలతో కదం తొక్కగా 188 రన్స్ చేసింది. హాకాంగ్ బౌలర్ల ధాటికి అఫ్గన్ మిడిలార్డర్ విఫలమైనా.. అటల్ క్రీజులో పాతుకుపోయి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇక డెత్‌ఓవర్లలో అజ్మతుల్లా ఓ రేంజ్‌లో రెచ్చిపోయాడు. ఆకాశ్ శుక్లా ఓవర్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 24 రన్స్ పిండుకున్న అతడు జట్టు స్కోర్ దాటించాడు. ఆ తర్వాత నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 రన్స్ చేయగలిగింది.

## స్పోర్ట్స్

# టోర్నమెంట్ ప్రైజ్‌మనీ కన్నా..

### హార్దిక్ పాండ్యా ధరించిన వాచీ ఖరీదెక్కువ !



**దుబాయ్**

ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఓ స్టయిలిష్ ప్లేయర్. ఆసియాకప్ టీ20 టోర్నీ కోసం అతను ఫుల్‌గా ప్రిపేరవుతున్నాడు. అయితే ట్రైనింగ్ సెషన్‌లో తాజాగా పాండ్యా ధరించిన వాచీపై అందరి ఫోకస్ పడింది. హార్దిక్ తన చేయికి రిచర్డ్ మిల్లీ ఆర్ఎం 27-04 మోడల్ వాచీని ధరించాడు. ఆ వాచీ పెట్టుకుని అతను ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే ఆ వాచీ ఖరీదు సుమారు 20 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఆసియా కప్ టోర్నీ ప్రైజ్‌మనీ కన్నా 8 రెట్లు ఎక్కువ అని అంచనా వేస్తున్నారు. ఆసియాకప్ ప్రైజ్‌మనీ కేవలం 2.6 కోట్లు మాత్రమే. అల్ట్రా లగ్జరీ వాచీని.. టెన్నిస్ లెజెండ్ రఫేల్ నాదల్‌తో కలిసి కంపెనీ తయారు చేసింది. రిచర్డ్ మిల్లే ఆర్ఎం వాచీలను కేవలం 50 మాత్రమే తయారు చేసింది కంపెనీ.నిజానికి పాండ్యాకు వాచీలు అంటే ఇష్టం. ప్రతిసారి కొత్త కొత్త టోర్నీల్లో అతను కొత్త వాచీలతో ఆకట్టుకుంటాడు. ఇటీవల జరిగిన ఓ టోర్నీలో అతను రిచర్డ్ మిల్లే ఆర్ఎం 27-02 వాచీని పెట్టుకున్నాడు. దానికి ఖరీదు సుమారు ఏడు కోట్లు ఉంటుంది. సెప్టెంబర్ పదో తేదీన ఇండియా తన ఫస్ట్ మ్యాచ్ ఆడనున్నది. యూఏఈ జట్టుతో ఆ మ్యాచ్ ఉంటుంది. ఇక 14వ తేదీన పాకిస్థాన్‌తో, 19వ తేదీన ఓమన్‌తో తొలి రౌండ్ మ్యాచ్‌లు ఆడుతుంది.

# రోషన్ 'ఛాంపియన్'లో మలయాళీ బ్యూటీ అనస్వర రాజన్



హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఛాంపియన్. ఈ సినిమాకు ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తుండగా.. స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అయితే ఈ చిత్రం నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. చంద్రలేఖ పాత్రలో అనస్వర నటించబోతుండగా.. కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఇందులో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడు.




# ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా

## అదరగొట్టిన అందాల భామ అవికా గోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్?గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు.చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ.గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది.అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఇటీవలే విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.



# తెలంగాణ వాడిగా సల్మాన్ ఖాన్?..

'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' షూటింగ్ షురూ.!




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆల్మోస్ట్ టాలీవుడ్‌కు దూరంమైన తాప్సీ..

## సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్

2010లో ఝుమ్మంది నాథం సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు.. ఆతర్వాత ధనుష్ సరసన ఆడుకలం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. తెలుగులో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ తమిళంలో మాత్రం అంతగా ఆఫర్స్ అందుకోలేకపోయింది.తెలుగులో స్టార్ హీరోలతో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రభాస్ జోడిగా మిస్టర్ పర్ఫెక్ట్ మూవీలో మెరిసింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు.. అక్కడ సైతం హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది.చివరగా షారుఖ్ సరసన డుంకీ చిత్రంతో హిట్టుకొట్టిన ఈ బ్యూటీ.. ఇప్పటికీ మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఇదిలా ఉంటే.. 11 సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత తాప్సీ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోయిస్‌ను కుటుంబ సభ్యుల మధ్య వివాహం చేసుకుంది.వీరిద్దరి పెళ్లి వేడుక ఉదయపూర్ లో జరిగింది. ప్రస్తుతం తాప్సీ ములాక్ 2, గాంధారి చిత్రాల్లో నటిస్తుంది. ఆచితూచి సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబందించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ అమ్మడు నెట్టింట ఓ వైపు పద్దతిగా ఆకట్టుకుంటూనే మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో మెరుస్తూ కవ్విస్తుంది. ఈ బ్యూటీ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృతిక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం . వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492